

# ఘనంగా పదవి విరమణ మహోత్సవం

## గుండు మధుగౌడ్ ఆధ్వర్యంలో.

### నాగపూరి బాలరాజుకు ఘన సన్మానం
### ముఖ్యఅతిథిగా గూడూరు ఆంజనేయులుగౌడ్



**కీసర,నవంబర్ 12( నేటి ప్రస్థానం) :** ప్రభుత్వ ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజమని నాగారం టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గూడూరు ఆంజనేయులుగౌడ్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు బ్రహ్మయ్య కాలనీకి చెందిన నాగపూరి బాలరాజు సిద్దిపేట్ జిల్లా కోశాధికారిగా పనిచేసి పదవి విరమణ చేశారు. శివ సాయి ఫంక్షన్ హాల్ లో మంగళవారం గుండు మధు గౌడ్ ఆధ్వర్యంలో పదవి విరమణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గూడూరు ఆంజనేయులు గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై మధుగౌడ్ టీమ్ తో కలిసి నాగపూరి గంగ బాలరాజుకు గజమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం కేకులు కటింగ్ చేసి సంబరాలు జరుపుకున్నారు. పలువురు అభిమానులు,రక్తసంబంధులు,కాలనీవాసులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కృష్ణారెడ్డి, శ్రీనివాస్ రావు,జైపాల్ రెడ్డి, సురేందర్ రెడ్డి,పాష భాయ్,పోచయ్య గౌడ్, రమణ, సూర్యనారాయణ రెడ్డి,కిరణ్ రెడ్డి,జొన్న రామకృష్ణ గౌడ్, ఆనంద రాజ్,పాపా నాయక్,యాదగిరి, శ్రీశైలం, బాలరాజు కూతుర్లు సృజన రవి అర్జున్,సౌజన్య దుర్గ కోటేశ్వరరావు, శ్వేత శ్యామ్ కుమార్, తదితరులు రక్తసంబంధులు పాల్గొన్నారు.



